సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

7న ప్రతిభా పరీక్ష

ఆకులగణపవరం(రాజాపాలెం) : ఆకులగణపవరంలోని ఎంపీఆర్‌ఎ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ఈనెల 7న ప్రతిభా పాటల పరీక్ష నిర్వహించనున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారికి హైదరాబాదుకు చెందిన రీసోనెన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువు ఉచితంగా అందించనున్నట్లు ఎంపీపీ కమిటీ వైస్ చైర్మన్ చల్లా రత్తయ్య పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

రెడ్డిగూడెం(రాజుపాలెం) : క్రికెట్ పోటీలతో మిమిక్ ప్రాంతాలకు చెందిన యువత మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని ఎన్నై వేణుగోపాల్ పేర్కొన్నారు. రెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. పలు మండలాలకు చెందిన యువత పోటీల్లో తలపడ్డారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

దుర్గి: పల్నాటిప్రసిద్ధి చెందిన శ్రీనివాసరావిడి అమ్మవారికి ఆదివారం వేలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. వసంత పంచమి పురస్కరించుకుని పలువురు చిన్నారులకు ఆలయ సన్నిధిలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో, ఏసీ పి పైడి ముత్తాయిలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బింబతీర్థం, అభిషేకాలు, నక్షత్రహారతి, చండీహోమం, పల్లకీ సేవ కార్యక్రమాలను తిలకించారు.

పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం అచ్చమ్మ కుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామాలయానికి మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తెడేపా శ్రేణులు మంగళహారతి పలికారు. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెడేపా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్, హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్చైర్మన్ మంజులారెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, మండల తెడేపా అధ్యక్షుడు నేరేటి వీరాంజెయి యాదవ్, గుండాల శ్రీనివాసయాదవ్, దేవ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చర్చి 130 వసంతాల వేడుకలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న సంఘ పెద్దలు

సత్తెనపల్లి: బాగ్స్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్టు చర్చి 130 వసంతాల వేడుకలు, నూతన మందిర నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 12 నుంచి 14 వరకు ఎబీఎం కాంపౌండ్‌లో రక్షణ ఉజ్జీవ సువార్త మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ చర్చి సంఘకాపరి జరుగుమల్లి ఇజ్రాయేలు తెలిపారు. ఆదివారం సువార్త మహాసభల గోడపత్రాలు, కరపత్రాలను ఆవిష్కరించారు. చర్చి బాధ్యులు స్కైలాబ్, కిశోర్‌బాబు, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే యరపతినేని

డీజీపీకి బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని , నిఖిల్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తాను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, యువనాయకుడు యరపతినేని సాయి నిఖిల్‌లు ఆదివారం మంగళగిరిలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీజీపీని సత్కరించి, పూలబొకేను అందజేశారు.

పుల్లిచింతల నిర్వాసితులకు పుట్టెడు కష్టాలు

రహదారిని ఆక్రమించిన కంపచెట్లు

పుల్లిచింతల ప్రాజెక్టు కోసం పుట్టి పెరిగిన ఊరును.. ఉపాధి ఇచ్చే పొలాలను పలు గ్రామాల ప్రజలు త్యాగం చేశారు. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయిస్తామని అప్పటి పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. కొండమోడు వద్ద పునరావాస కేంద్రంలో నిర్వాసితులు ఉండే ప్రాంతం అడవిని తలపిస్తోంది. నీటి వసతిలేదు, మురుగు కాల్వలు, వీధి దీపాలు లేవు. ఇంకా అనేక సమస్యలతో వారు సతమతమవుతున్నారు.

న్యూస్‌టుడే, పిడుగురాళ్ల

పునరావాస కాలనీలో కొరవడిన వసతులు

పిడుగురాళ్ల పురపాలక సంఘంలో కలిపిన వసతులు కల్పిస్తారని నిర్వాసితులు ఆనందపడ్డారు. అయితే పురపాలకసంఘం అధికారులు కూడా వారిని శీతకన్నుతో చేశారు. బెల్లంకొండ మండలంలోని కోళ్లూరు, గొల్లపాడు, చిట్యాల, చిట్యాలతండా, కేతవరం, బోధనం, ఎమ్మార్జీగూడెం గ్రామాల ప్రజలు పుల్లిచింతల ప్రాజెక్టు కోసం పొలాలు ఇళ్లు అన్నీ వదులుకున్నారు. వారికి కొండమోడు పునరావాస కేంద్రంలో స్థలాలు నమ్మబుతో ఇళ్లు నిర్మించుకున్నారు. 1060 మంది నిర్వాసితులకు స్థలాలు ఇస్తే అందులో 70శాతం మందే ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో 450-500 కుటుంబాలు ఉంటున్నాయి. పుల్లిచింతల ప్రాజెక్టు అధికారులు లేబెల్ వేసి రోడ్లు, మురుగు పారుదల ఉండేలా చూశారు. ఇళ్ల నిర్మాణం చేసుకునే సమయంలో మురుగు కాల్వలు ఎళ్కడికక్కడ పూడిపోయాయి. రోడ్లు పళ్లన కంపచెట్లు అడవిని తలపించేలా పెరిగాయి. అప్పుడు అధికారులు పట్టించుకోలేదు. పునరావాస కేంద్రం పిడుగురాళ్ల శివారులో ఉండటంతో 2019లో పురపాలక సంఘంలో కలిపారు. కాని వసతుల కల్పనకు నోచుకోలేదు.

కుళాయిలకు నీరు అందకపోవటంతో ఇలా..

రాత్రిపూట అంధకారం

కొండమోడు పునరావాస కేంద్రాన్ని పురపాలక సంఘంలో కలిపినా అక్కడ ఉండున్న వారి సమస్యలు పరిష్కారం కాలేదు. గత ఐదేళ్ల వారి సమస్యలు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వమైనా వారి సమస్యలు పరిష్కరిస్తుందని ఆశగా చూస్తున్నారు. పునరావాస కేంద్రంలోని రోడ్ల పళ్లన కంప చెట్లు బాగా పెరిగాయి. మురుగు కాల్వలు పూడిపోయి మురుగు మయమవ కలిగే పరిస్థితి లేదు. నీటి ట్యాంకుల నిర్మాణం చేసి కొన్ని ప్రాంతాలకు మాత్రమే పైపులైను వేశారు. పైపులైన్ లేనిచోట నీటి సమస్య వేధిస్తోంది. వీధిలైట్లు చాలాచోట్ల వెలగడం లేదు. రాత్రయితే అంధకారం నెలకొంటుంది. కోతులు, కుళ్లిన బెడద ఎక్కువగా ఉంది. రోడ్లు పళ్లన కంప చెట్లు తొలగించి రోడ్లు శుభ్రం చేయాలని కోరుతున్నారు. పూడిపోయిన మురుగు కాలువలు సరంచేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హింస విడనాడి అభివృద్ధి చేసుకుందాం

మాచర్ల (కారంపూడి) : ఆధ్యాత్మికత పరిఢవిల్లిన పల్నాడు ప్రాంతంలో కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం క్షణ కార్యక్రమాలు పెంచి పోషించారని, నేటితరం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తుందని, ప్రతి ఒక్కరూ హింసను విడనాడి అభివృద్ధి కోసం పాటు పడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని చెన్నకేశవుడి సమీపంలో నిర్వహించిన గీతాయజ్ఞ కోటి నామోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. పరబ్రహ్మ కాశీ విశ్వనాథ స్వామి సత్సంగం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహాయజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో రైతులు సాగు పనికి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని, వరికొయిడిలిల నిర్మాణంలోనే ఇప్పుడి పరిస్థితులు మారతాయని, దాని నిర్మాణంలో వచ్చే అవరోధాలను అధిగమించేందుకు ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా సాగాలన్నారు. మున్సిపల్ వైస్చైర్మన్ పోలూరి నరసింహారావు, సత్సంగం సమ్యజ్ఞ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

రెంటచింతల: దుర్గి మండలం ముటుకూరులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. కందులు క్వింటాలుకు రూ.7,550 మద్దతు ధర లభిస్తుందన్నారు. ఆదివారం కానుకమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం మాజీ సర్పంచి అల్లూరపెద్దిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుగ్గవాగుకు మరమ్మతులకోసం ఐదేళ్ల ప్రైకా ప్రభుత్వంలో పైసా ఖర్చు చేయకపోవడంతో వారం క్రితం భైద మేజరులో తలపులు విరిగిపోయాయన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాజ్యంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్చైర్మన్ మంజులా రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్తెమ్మతల్లి కల్యాణ మహోత్సవం

అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

మాదిపాడు(అచ్చంపేట) న్యూస్‌టుడే: మండలంలోని మాదిపాడు అటవీప్రాంతంలోని సత్తెమ్మతల్లి సత్యదేవుల వార్షిక కల్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. గణపతిపూజ, రక్షాబంధన తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. పూజల్లో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. మేడేపల్లి అప్పయ్య శాస్త్రి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య కల్యాణం వైభవంగా జరిగింది. దేవాదాయశాఖ ఈఓ కోటేశ్వరరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

ఆలయ వార్షికోత్సవం ప్రారంభం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: శ్రీగోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ప్రారంభించినట్లు పులువుల వెంకట పణి కుమార శర్మ తెలిపారు. ఆదివారం ఉదయం గోపూజ, గణపతి పూజలతో ప్రారంభమైనట్లు తెలిపారు. సోమవారం ఉదయం పూర్ణాహుతి, శాంతికల్యాణ మహోత్సవాలు జరుగుతాయన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఉంటుందని చెప్పారు.

అక్రమంగా అరెస్టు చేశారని నిరసన

(క్రోసూరు(అచ్చంపేట) : క్రోసూరులో వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహాల ధ్వంసం కేసులో నాగరాజు అనే యువకుడిని ఆక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపిస్తూ బంధువులు, మహిళలు ఆదివారం రాత్రి కొట్టినేపు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అదుపులోకి తీసుకొన్న యువకుడిని తమకు చూపించాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని అతనిని చూపిస్తామంటూ అందోళనకారుల్ని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో వారు ధర్నా విరమించి శాంతించారు.

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

గురజాల, న్యూస్‌టుడే: గురజాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దింతా లక్ష్మీ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో ఈ ఎన్నిక నిర్వహించారు.

రోడ్డుపైనే మురుగు

ఉప్పలపాడు శివారు చల్లపల్లి తండాలో సైడు కాలువలు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు ఎళ్కడికక్కడే నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రాథమిక పాఠశాల ఎదురు ప్రధాన రోడ్డుపై ఇలా మురుగు దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి సైడు కాలువలు నిర్మించాలని తండా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాజాపాలెం**

గోతుల దారి... అవస్థలే మరి

అత్తలూరు-పెదకూరపాడు రహదారి దుస్థితి

పెదకూరపాడు నుంచి బుచ్చుపాలెం మీదుగా అమరావతి మండలం అత్తలూరు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పూర్తిగా ధ్వంసమైంది. పెదకూరపాడు రైల్వేస్టేషన్ నుంచి అత్తలూరు వరకు 11 కిలోమీటర్ల దూరం గజానికో గుంత, అడుగుకో గొయ్యిగా మారింది. వాహన చోదకులు ఎగుడు దిగుడు రహదారిలో ప్రమాదాలకు గురవుతున్నారు. అన్నదాతలు తమ పంట ఉత్పత్తులను, కూలీలను ఆయా మార్గాల్లో తరలించాలంటే హడలిపోతున్నారు. **- న్యూస్‌టుడే, పెదకూరపాడు**

సంఘ బలోపేతానికి కృషి

సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావును సత్కరిస్తున్న పెద్దలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కాకతీయ జన సేవా సమితి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆ సంఘ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డీఎన్‌ఆర్ పాంచజన్య వైద్యర్ దరువూరి నాగేశ్వర రావు అన్నారు. కాకతీయ కల్యాణ మండపంలో ఆదివారం సత్తెనపల్లి కాకతీయ జన సేవా సమితి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. సంఘ ఉపాధ్యక్షులుగా పల్నా సంబశివరావు, బోయపాటి పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా మళ్కిన అచ్చయ్య, సంయుక్త కార్యదర్శులుగా ముండ్రా వెంకట కామేశ్వరరావు, యెల్లినేడి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా గుంటుపల్లి రోశయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షుడు నాగేశ్వరరావును పెద్దలు, సంభీయులు సత్కరించారు.

పేదలకు ఇంటి నివేశన స్థలాలు అందేలా కృషి



అర్హుల స్వీకరణ ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అర్హులైన పేదలకు ఇంటి నివేశన స్థలాలు అందేలా సీపీఎం కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పిళ్ల నాగేశ్వరరావు అన్నారు. సీపీఎం కార్యాలయంలో ఆదివారం రాత్రి పేదల నుంచి ఇంటి నివేశన స్థలాల కోసం అర్జీల స్వీకరణ ప్రారంభించి మాట్లాడారు. రోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు సీపీఎం కార్యాలయంలో ఇళ్ల స్థలాలకు అర్జీలు స్వీకరిస్తామన్నారు. అర్జీలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇళ్లపట్టాలు అందేలా చూస్తామన్నారు. పార్టీ నాయకులు చెన్నకేశవరావు, శేషగిరిరావు, శ్రీనివాసరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు సెలవుల్లోనూ మధ్యాహ్న భోజనం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమాయత్తమయ్యే ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆదివారం నుంచి మధ్యాహ్న భోజనాన్ని జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రారంభించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు ప్రతిరోజూ పది విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించనున్నారు. జిల్లాలో 167 జడ్పీ, నాలుగు మున్సిపల్, నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 12 వేల మంది విద్యార్థులు సెలవుల్లోనూ భోజనంతో లబ్ధి పొందనున్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

దుర్గి, న్యూస్‌టుడే: త్రైతసిద్ధాంత, ప్రబోధ సమితి పిడుగురాళ్ల, చిలకలూరిపేట కమిటీ సభ్యులు ఆదివారం మండల పరిధిలోని తేలూల, పోలేపల్లి గ్రామాల్లో భగవద్గీత గ్రంథంపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్థులను కలసి భగవద్గీత గురించి వివరించారు.

శివాలయ వార్షికోత్సవం

పిడుగురాళ్ల: బ్రహ్మానందరెడ్డి కాలనీలోని శివాలయ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కాలనీ వాసులు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రాణం తీసిన వేగం

నాగేశ్వరరావు (పాత చిత్రం)

వేల్పూరు(అచ్చంపేట): అతివేగం నిండుప్రాణం తీసింది. అచ్చంపేట మండలం వేల్పూరు- క్రోసూరు ఆర్‌అండ్‌బీ రహదారి మధ్య ఎన్నెస్కొలకాలు వంతెన వద్ద ఆదివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అచ్చంపేట మండలం వేల్పూరుకు చెందిన ఇప్పల నాగేశ్వర రావు(38) అంగడి వేల్పూరు నుంచి క్రోసూరుకు దిగువక్షవాహనంపై వేగంగా వెళుతున్నాడు. ఎన్నెస్కొల కాలువ వంతెన వద్ద దిగువక్ష వాహనం దిమ్మెను ఢీకొంది. వాహనం కాలువలో పడిపోయింది. అతని తలకు బలమైన గాయం కావటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య పార్వతి, ఇద్దరు సంతానం. నాగేశ్వరరావు గంటూరు మిర్చియార్డులో కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అచ్చంపేట సీఐ జె.వెంకటప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

మాచర్ల (కారంపూడి): ఆటోలో కూర్చున్న వృద్ధుడిని దిగువక్ష వాహనం ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం మాచర్ల మండలంలోని కంభంపాడు వద్ద చోటు చేసుకుంది. వివరాలిలా వెళితే దుర్గి మండలం, ఓబులసానిపల్లె గ్రామానికి చెందిన కొమ్ము అబ్రహం రెంటచింతల కానుకమాత తిరునాళ్లకు వెళ్లే క్రమంలో ఆటోలో వెనుకభాగంలో కూర్చొని ప్రయాణిస్తున్నారు. ఆటో ఆకస్మాత్తుగా బ్రేక్ వేయటంతో వెనుక వస్తున్న దిగువక్ష వాహనం ఆటోలోని అబ్రహాంను ఢీ కొట్టింది. సంఘటనలో అబ్రహాం రెండు కాళ్లకు తీవ్రగాయాలతో ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

అడ్డుకట్ట తెగింది

గండికి అడ్డుకట్ట వేస్తున్న కూలీలు

పిడుగురాళ్ల: పట్టణంలోని చెరువుకు నీరు పెట్టడానికి శుక్రవారం పురపాలకసంఘం అధికారులు పొక్లెయిన్ తెప్పించి బుగ్గవాగు నుంచి పారే నీటికి మట్టితో అడ్డుకట్ట వేయించారు. దీంతో నీరు చెరువులోకి పోతుంది. ఈ క్రమంలో నీటి ప్రవాహం పెరగడంతో అడ్డుకట్ట తెగిపోయింది. మళ్లీ ఇసుక, మట్టితో నింపిన గోతాలతో అడ్డుకట్ట వేయిస్తున్నారు. సాయంత్రానికి కట్టకు పడిన గండిని పూడ్చి చెరువులోకి నీరు పోయేలా చేశారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్డ్ రీజనల్ రూరల్ బ్యాంక్)
సత్తెనపల్లి బ్రాంచ్, (గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.8-6-64, వార్డు నెం.1, శ్రీచైతన్య స్కూల్ ఎదురు, చిన్న మసీదు స్ట్రీట్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా. ✆ 9390478348 email: bm0048@cggb.co.in
Lr.No.7026/SARFAESI/2024-25/20 Dated: 05.01.2025

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

To: ఋణగ్రహీత: 1) శ్రీ కర్నాటి స్వామి, తండ్రి: వేదాంత, R/o. డి.నెం.303/2, న్యూ లింపుల్ సెంటర్, 88-అశ్వర్యుడు, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా. హనీమూన్: 2) శ్రీ యేమూరి ఊనయ్య, తండ్రి: రయణయ్య, R/o.డి.నెం.5-105, యర్రబాలెం, పీసపాడు, క్రోసూరు, పల్నాడు జిల్లా. తనఖాదారు/బా: 3) శ్రీ కర్నాటి స్వామి, తండ్రి: వేదాంత, R/o.డి.నెం.303/2, న్యూ లింపుల్ సెంటర్, 88-అశ్వర్యుడు, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా.

విషయము : చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచి వారికి ఋణగ్రహీత పైకము బకాయి చేసుకోనట్ల నిమిత్తము SARFAESI Act, 2002 క్రింద శ్రీ కర్నాటి స్వామి కి చెందిన ఆస్తి విక్రయమును గురించి.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (క్రింద పేర్కొనబడిన రూల్ 8 (6) ప్రకారం సంప్రదించి ఋణగ్రహీత అకౌంటు నిరర్థకమైనందున బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించనందున మీకు మరియు ప్రజలకు తెలియచేయునదేమనగా మీరు ఋణగ్రహీత అకౌంటు కొరకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ తనఖాదారుగా ఉన్నారు. మీ ఋణగ్రహీత అకౌంటు నిరర్థకమైనందున మీ తనఖా ఆస్తి అయిన క్రింద వివరించబడిన ఆస్తిని అమ్మడమైనది. కావున మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని తగినంత వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసుకు ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెంత ఖర్చులతో సహా కలిపి చెల్లిస్తే సెక్యూరిటీ ఆస్తి అమ్మడమైన గాని ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు. సరఫరా చట్టం యొక్క సెక్షన్ 13(8) పరిధిలో మీ ఆస్తిని విడిపించుకునే హక్కు మీకు కలదు.

ఆస్తి యొక్క వివరణలు

ఆస్తి వివరములు	ఆర్సిసి రూఫ్ గ్రౌండ్, ఫ్లోర్ గీ. సెకండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము
లొకేషన్	డి.నెం.303/2, న్యూ లింపుల్ సెంటర్, న్యూ లింపుల్ వెంకటేష్, 88-అశ్వర్యుడు గ్రామము మరియు మండలం పంచాయితీ, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా.
సర్వే నెం.	డి.నెం.303/2
విస్తీర్ణం	115 చ.గజాలు
యజమానిపేరు	శ్రీ కర్నాటి స్వామి
హద్దులు	తూర్పు : పల్లంశెట్టి శ్రీనివాసరావు & చెరుపల్లపల్లి అంజయ్యకు చెందిన స్థలము-65 లింకులు; దక్షిణం : కొర్రాటి స్వామికి చెందిన స్థలము-36.5 లింకులు; పడమర : మంచాలపోలి రోడ్డు-68 లింకులు; ఉత్తరం : మంచాలపోలి రోడ్డు-34.5 లింకులు

తేదీ: 05-01-2025, స్థలము: సత్తెనపల్లి సం/- డిప్టీ మేనేజర్ & అధికృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్

హింసను అరికట్టి అభివృద్ధి చేద్దాం

పిడుగురాళ్ల : పల్నాడు ప్రాంతంలో కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం క్షణ కార్యక్రమాలు పెంచి పోషించారని, నేటితరం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తుందని, ప్రతి ఒక్కరూ హింసను విడనాడి అభివృద్ధి కోసం పాటు పడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని చెన్నకేశవుడి సమీపంలో నిర్వహించిన గీతాయజ్ఞ కోటి నామోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. పరబ్రహ్మ కాశీ విశ్వనాథ స్వామి సత్సంగం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహాయజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో రైతులు సాగు పనికి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని, వరికొయిడిలిల నిర్మాణంలోనే ఇప్పుడి పరిస్థితులు మారతాయని, దాని నిర్మాణంలో వచ్చే అవరోధాలను అధిగమించేందుకు ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా సాగాలన్నారు. మున్సిపల్ వైస్చైర్మన్ పోలూరి నరసింహారావు, సత్సంగం సమ్యజ్ఞ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార మహోత్సవ



యేలూరి చంద్రశేఖరరావు గారు
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు, పిడుగురాళ్ల

మా మిత్రులు, శ్రేయోభిలాషులు అయిన **యేలూరి చంద్రశేఖరరావు** గారు పిడుగురాళ్ళ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానము అధ్యక్షులుగా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ... వారు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని మనసారా కోరుకుంటూ...

పేరుమాళ్ళ రాజేష్
శివప్రియ ట్రేడర్స్, పిడుగురాళ్ల

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్డ్ రీజనల్ రూరల్ బ్యాంక్)
సత్తెనపల్లి బ్రాంచ్, (గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.8-6-64, వార్డు నెం.1, శ్రీచైతన్య స్కూల్ ఎదురు, చిన్న మసీదు స్ట్రీట్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా. ✆ 9390478348 email: bm0048@cggb.co.in
Lr.No. 7026/SARFAESI/2024-25/24 Date: 31-01-2025

**ఇ-వేలం అమ్మకపు